**Namaste Telangana**

# టూరిజం కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు వినతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజమౌళి సారథ్యంలో పలువురు ఎంపీ వినోద్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడుతానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భళారే 'వి'చిత్రం



**పలు** రంగుల్లో కనిపిస్తున్న భారీ గోడ చిత్రం గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కేందుకు సిద్ధమవుతున్నది. రియో ఒలింపిక్ క్రీడల స్ఫూర్తిగా 51 అడుగుల ఎత్తు, 560 అడుగుల పొడవు ఉన్న భారీ స్ప్రే పెయిటింగ్‌ను బ్రెజిల్‌లోని రియోడి జెనిరోలో ఓ కళాకారుల బృందం తీర్చిదిద్దింది. దీనికి ఎట్నియాస్ అని నామకరణం చేశారు. ఈ పెయిటింగ్‌ను పూర్తి చేయడం కోసం 180 బకెట్ల అక్రోలిక్ పెయింట్, 2800 డబ్బాల స్ప్రే పెయింట్, ఏడు హైడ్రాలిక్ లిఫ్టులను ఉపయోగించామని ఎడ్వర్డో కోబ్రా తెలిపారు.